# 7

# సంఘ కూడికలో స్త్రీలు మాట్లాడ అనుమతింపబడ్డారా?

*"స్త్రీలు సంఘములలో మౌనముగా ఉండవలెను; వారు లోబడియుండ వలసినదే గాని, మాటలాడుటకు వారికి సెలవు లేదు. ఈలాగు ధర్మశాస్త్రమును చెప్పుచున్నది. వారు ఏమైనను నేర్చుకొనగోరినయెడల, ఇంట తమ తమ భర్తల నడుగవలెను; సంఘములో స్త్రీ మాటలాడుట అవమానము" (1 కొరింథీయులకు 14:34, 35).*

1 కొరింథీయులకు 14:34, 35లో సంఘములలో స్త్రీలు మౌనముగా ఉండవలెనను ఆజ్ఞను పరీశీలించడంలో, 33వ వచనం చివరిలోని "సంఘములన్నిటిలో" అనే ప్రయోగాన్ని మనం మొదటిగా ఆలోచించవలసియుంటుంది. అది 33వ వచనంతో వెళ్లాలా లేక 34వ వచనంతో వెళ్లాలా? F. W. Grosheide మంచిగా గమనించినదాన్ని తెలిపాడు:

> వచనం 33ఎ యొక్క మాటలు మరి ఏ అధికమైన యోగ్యతను తీసికొన నిరాకరించినందున, "సంఘములన్నిటిలో" అనే ప్రయోగాన్ని కొందరు చేయ ప్రయత్నించినట్టు ముందుగా పోవుదానితో తీసికొనవల్లపడదు. ఈ ఆజ్ఞ కేవలం కొరింథీయులకు మాత్రమే గాక అన్ని సంఘములకు యివ్వబడినట్టు దీనివెంట వెళ్లే మాటలతో తీసికొనడం ఈ ఆజ్ఞను తగిన విధముగా గుర్తు చేయునదైయుంది (7:17తో పోల్చి చూడు).[1]

ఈ క్రిందిది బహు ముఖ్యమైన ప్రశ్నగా మారిపోయింది: "దేవుని ప్రజల స్థానిక సర్వ సమాజము కూడినప్పుడు స్త్రీలు మాట్లాడ అనుమతిపొందారా?" పౌలు యిలా రాసాడు, "స్త్రీలు సంఘములలో (సంఘములన్నిటిలో) మౌనముగా ఉండవలెను; వారు లోబడియుండవలసినదే గాని, మాటలాడుటకు వారికి సెలవులేదు" (1 కొరింథీయులకు 14:34).

సాధారణ సమాజ కూడికలో స్త్రీలు మాట్లాడకుండ ఉండాలని లేక మాట్లాడ అనుమతించలేదని అనేకమంది పండితులు తలంచుతారు. స్త్రీలు సాధారణ సమాజ కూడికల్లో మాట్లాడే విషయంలో యిది ఎల్లప్పుడు వర్తిస్తుందని కొందరు నమ్మరు, కొన్ని పరిస్థితుల క్రింద ఉండే సెట్టింగ్‌లో అది వర్తిస్తుందని వారు తలంచుతారు. మొదటి శతాబ్దంలోని స్త్రీలకు అది వర్తిస్తుందే గాని నేడు అది వర్తించదని యింకను యితరులు తలంచుతారు.

## పౌలు తన్నుతాను ఖండించుకున్నాడా?

1 కొరింథీయులకు 11:2-17ను, 1 కొరింథీయులకు 14:34, 35ల్లో పౌలు తన్నుతాను ఖండించుకున్నాడని కొందరు తలంచుతారు. తన ఉపదేశంలో ఉన్నట్టు కన్పించే ఈ సంఘర్షణను పరిష్కరించడానికి పలు విధములైన ప్రయత్నాలు జరిగాయి. న్యాయమైన యితర వివరణలు యివ్వగలిగినట్టయితే, అసంగతము లేక విరుద్ధము ఊహించనవసర ముండదు. సంఘం యొక్క సాధారణ సమాజ కూడిక స్థలంలో మాత్రమే స్త్రీలు ప్రార్థించి లేక ప్రవచించినట్టయితే, అప్పుడు పౌలు తన్నుతాను వ్యతిరేకించుకున్నట్టే. ఏదియెలాగున్నా, స్త్రీలు అనేక యితర పరిస్థితుల్లో ప్రార్థించి ప్రవచించియుండవచ్చు. ఫిలిప్పీలో మత సంబంధమైన కార్యాలకొరకు స్త్రీలు కూడిన వాస్తవం (అపొస్తలుల కార్యములు 16:13) క్రైస్తవ స్త్రీల మధ్య కూడ మామూలు అలవాటు అయ్యున్నట్టు సూచించవచ్చు. 1 కొరింథీయులకు 14:34, 35 యొక్క తీర్మానం లేక చట్టం "సంఘమంతయు ఏకముగా కూడి" అనేదానికి మాత్రమే వర్తించగా (1 కొరింథీయులకు 14:23), 1 కొరింథీయులకు 11:5 సంఘమంతయు ఏకముగా కూడినవాటికి కాని సందర్భాలకు వర్తించియుండవచ్చు.

## సంఘమంతయు

సంఘము క్షేమాభివృద్ధి పొందగలుగునట్లు సాధారణ సమాజ కూడికకు సంబంధించిన తారుమారును పోగొట్టడానికి 1 కొరింథీయులకు 14లో పౌలు కృషి చేస్తున్నాడు (4, 5, 12, 19 వచనాలు). సమాజ కూడికలో తారుమారు అభివృద్ధి అవుతుంది ఎందుకంటే ఆటంకపరచబడే అలవాట్లు జరుగుతున్నాయి. (1) అర్థం చెప్పేవారు లేకుండగనే అద్భుతరీతిగా భాషలు మాట్లాడేవారు మాట్లాడుతున్నారు (1 కొరింథీయులకు 14:23). (2) ఒకరికంటె ఎక్కువమంది ప్రవక్తలు ఒకేసారి మాట్లాడుతున్నారు (1 కొరింథీయులకు 14:27). (3) స్త్రీలు సంఘంలో మాట్లాడుతున్నారు. ప్రవచించే పురుషులను ప్రశ్నలు అడుగుతూ ఆటంకం కలుగజేస్తున్నారు (1 కొరింథీయులకు 14:34, 35).

ఈ పరిస్థితిని సరి చేయడానికి గాను, పౌలు ప్రతి గుంపుతో మాట్లాడుతున్నాడు. భాషలు మాట్లాడేవారు అర్థం చెప్పేవారు ఉంటేనే ఒకరి తరువాత ఒకరు మాట్లాడాలి (1 కొరింథీయులకు 14:27, 28). ప్రవక్తలు కూడ ఒక్కొక్కరిగా మాట్లాడవలసియుంది. వారు చెప్పేదాన్ని యితరులు వివేచించాలి (1 కొరింథీయులకు 14:29-31). స్త్రీలు మాత్రం మౌనంగా ఉండాలి (1 కొరింథీయులకు 14:34), ఎందుకంటె సంఘంలో స్త్రీ మాట్లాడడం అవమానం (తగని పని) (1 కొరింథీయులకు 14:35).

స్త్రీలకు యివ్వబడిన ఉత్తరువు గ్రహించుటకు గాను నాలుగు ప్రాథమిక సూత్రాలను మనం గ్రహించవలసియుంటుంది. మొదటిది, ఈ తీర్మానం "సంఘమంతయు కూడి" వచ్చినప్పుడు వర్తిస్తుంది (1 కొరింథీయులకు 14:23). గనుక సంఘమంతయు కూడి రానప్పుడు యిది వర్తించదు. బైబిలు క్లాసు ఏర్పాటు గూర్చి పౌలు వ్రాయడం లేదు, ఈ రూలింగ్ (తీర్మానం) క్లాసు పరిస్థితికి వర్తింపకపోవచ్చు. సంఘమంతయు కూడి రాని బైబిలు తరగతికి వర్తింపజేస్తే,

పౌలుచే యోచింపబడని సెట్టింగ్‌కు మనం వర్తింపజేసినవారమై ఉంటాం. ఈ లేఖన భాగంలో చర్చించని సందర్భాలపై మనం నిర్బంధాలు విధించకూడదు.

రెండవది, సందర్భం వేరుగా సూచింపకపోయినప్పటికి, అది కన్పించే సెట్టింగ్‌చేత "మాట్లాడుట" అనేది తీర్మానించబడాలి, దాని ప్రాథమిక అర్థాన్ని నిలబెట్టాలి. "మాటలాడుట" అనేది *lalein* అనేదానినుండి తర్జుమా చేయబడింది అంటే "మాటలాడుట," లేక "శబ్దాన్ని ఉచ్చరించుట" అని అర్థం. క్రొత్త నిబంధనలో ఈ పదం 299 సార్లు కన్పిస్తుంది. వీటిలో అతి ఎక్కువ భాగం "ప్రసంగించుట" లేక "మాటలాడుట" అని అర్థం. 1 కొరింథీయులకు 14లో ఈ పదం 24 సార్లు కన్పిస్తుంది. క్రొత్త నిబంధన లేఖన భాగాలవలెనే *lalein* అనేదానికి సందర్భ సహితమైన భావం ఏమంటే, మాటలు పలుకుట లేదా కేవలం "మాట్లాడుట" అనేది. బాషలతో మాట్లాడేవారు (గ్రీకు: *glossa;* 1 కొరింథీయులకు 14:2, 4, 5, 6, 9, 13, 14, 18, 19, 22, 23, 26, 27) వదరడం కాదు లేక సంబంధం లేని శబ్దాలు చేయడమూ కాదు. భాషతో మాట్లాడడమంటే సంఘమంతటికి అద్భుతరీతిగా (1 కొరింథీయులకు 14:23) తనకు తెలియని భాషను, తాను చదువని భాషను, నేర్చుకొనని భాషను మాట్లాడడమైయుంది. మరోవైపు ప్రవక్తలైతే, సమాజంగా కూడినవారందరికి వారు ఎరిగిన భాషలో మాట్లాడతారు (1 కొరింథీయులకు 14:29). 1 కొరింథీయులకు 14:34లో సందర్భ సహితమైన సెట్టింగులో *lalein* ("మాట్లాడుట") అంటే సందేశంతో సంఘానికి ప్రసంగించడం అని అర్థం. ఈ సెట్టింగ్‌లో "మాటలాడుట" అనేది బహిరంగ ప్రసంగాన్ని సూచిస్తుందే గాని పాటలు పాడడాన్ని కాదు.

> గత వచనాలలో (27–30) భాషలు మాట్లాడేవారును ప్రవక్తలును మాటలాడడాన్ని గూర్చి ఉపయోగించిన అదే పదాలు మాటలాడుట (*lalein*) మరియు మౌనముగా ఉండుట *(sigao)* అనేవాటినుండి విదితమైయున్నాయి. అక్కడ సూచింపబడిన భాష సంఘానికి ఉపదేశించడానికి ఉపయోగింపబడినదైయుంది. మౌనంగా ఉండడమంటే ఆలాటిదానినుండి మానుకొనుటయైయుంది.[2]

మూడవది, "మౌనముగా ఉండడం" అనేదానికి అర్థం (గ్రీకు: *sigao;* 1 కొరింథీయులకు 14:34), "మాటలాడకుండుట" లేక "మౌనముగా ఉండు" అనేది కూడ ముఖ్యమైనదే. మరో భాషలో అద్భుతంగా మాటలాడేవారికొరకు, *sigao* ("మౌనముగా ఉండు") అంటే వారు సంఘంతో మాట్లాడకుండ నిలపాలి లేక అలా చేయకుండ ఆగాలి (1 కొరింథీయులకు 14:28). మాట్లాడుతుండే ప్రవక్తలకు కూడ అదే సందేశం ఉద్దేశింపబడింది (1 కొరింథీయులకు 14:30). విదితంగా, "మాట్లాడుతున్నవానిని" ప్రశ్నలు అడగడం అనే విషయంలో పురుషులు మాట్లాడవచ్చు. అటు ప్రవక్తలను గాని భాషలు మాట్లాడేవారిని గాని పురుషులు ప్రశ్నలు అడగడంలో ఏ విధమైన నిర్బంధం విధింపబడలేదు (మరొకరు మాట్లాడేటప్పుడు) ప్రవక్తయేగాని భాషలు మాట్లాడేవారేగాని యింకొకరు మాట్లాడేటప్పుడు నిశ్శబ్దంగా ఉండాలి. గనుక, *sigao* అనే భాగంలో, "మౌనంగా ఉండడం" సంఘంతో మాట్లాడే విషయంలో స్థానాన్ని తీసికోవద్దు అనేది భావం. ఇదే నిర్బంధాన్ని పౌలు స్త్రీల మీద విధించాడు ఎందుకంటె "స్త్రీ సంఘములో

మాటలాడుట అవమానకరము" (1 కొరింథీయులకు 14:35).

నాల్గవది, "మాటలాడుట," "మౌనంగా ఉండుట" అనేవాటికి సంబంధించి మనం కరక్టు అయినట్టయితే, సంఘమంతయు కూడినప్పుడు మాటలాడడానికి ప్రసంగించడానికి పూనుకోవద్దని పౌలు ఆదేశమైయుంది, వారు మాట్లాడకుండ ఆగిపోవాలి. అంటే స్థానిక సంఘం పాటలు పాడే కార్యక్రమంలో భాగమైయుండకూడదని యిది చెప్పలేదు. మాట్లాడేవారికి ఆటంకం కలుగజేయడాన్ని నిలిపివేయడానికి, దైవప్రేరేపితమైన సందేశాలను ప్రసంగించేటప్పుడు, స్త్రీలకు ఏవైనా ప్రశ్నలు ఉన్నట్టయితే, వారు యింట తమ భర్తలనడుగవలసియుంది.

## ఇతర ఆలోచనలు

ఈ విధానం కొన్ని ప్రశ్నలను రేకెత్తిస్తుంది. (1) ఆచారానికో లేక నాగరికతకో కాక, ఈ తీర్మానాన్ని పౌలు ఒక నియమానికి ఆధారం చేస్తున్నట్టయితే, 34వ వచనంలో పౌలు ఏ నియమానికి (చట్టానికి) దీన్ని ఆధారం చేశాడు? బహిరంగమైన కూడికలలో స్త్రీలు మాట్లాడకూడదనే ఆజ్ఞ మోషే ధర్మశాస్త్రములో లేదు. ఆరాధనా సెట్టింగ్‌లో స్త్రీలు లోబడియుండాలనే అంశం కూడా అందులో చెప్పబడలేదు.

మోషే ధర్మశాస్త్రంలో కనబడకపోయినప్పటికి "మీ ధర్మశాస్త్రమందు" అనే ప్రయోగాన్ని ప్రభువు ఉపయోగించింది పాత నిబంధనలో చేర్చబడిందనే ఉద్దేశంతో ఉపయోగించారు (యోహాను 10:34లో కీర్తన 82:6 సూచించారు; యోహాను 15:25ను కీర్తన 35:19లో సూచించారు). 1 కొరింథీయులకు 14:21లో "ధర్మశాస్త్రమని" పౌలు సూచించినప్పుడు, అతడు అదే పని చేస్తున్నాడు. ఆ తరువాత అతడు యెషయా 28:11లోనుండి కోట్ చేశాడు. తత్‌ఫలితంగా పౌలు మనస్సులో ఉన్న "ధర్మశాస్త్రము" అనేదాన్ని కనుగొనడానికి మోషే ద్వారా యివ్వబడినదానిని మనం చూడనవసరం లేదు. పౌలు ఆదికాండము 3:16ను ఉదహరించియుండవచ్చు: అక్కడ "అతడు నిన్ను ఏలును" అని ఉంది. 1 కొరింథీయులకు 14:35లో మోషే ధర్మశాస్త్రము స్త్రీలు "మౌనముగా ఉండవలెనని" అన్నట్టు పౌలు అనడం లేదు, కాని "లోబడియుండమని" ధర్మశాస్త్రం ఆజ్ఞాపించిందంటున్నాడు "మౌనంగా ఉండడంవలన" వారు "లోబడియున్నారని" చూపించాడు.

(2) ఏ స్త్రీలను గూర్చి పౌలు వ్రాస్తున్నాడు? *Gunaikes* అనేది *gune* అనేదానికి బహువచనమైయుంది. "స్త్రీలు" అని తర్జుమా చేయబడింది (1 కొరింథీయులకు 14:34), "స్త్రీలు" అని అయినా కావచ్చు "భార్యలు" అని అయినా కావచ్చు. ఈ హేతువుచేత, ప్రవక్తల యొక్క భార్యలు తమ భర్తలకు అంతరాయం కలిగించకూడదని పౌలు ఆదేశిస్తున్నట్టు కొందరు తీర్మానించారు. ఇది కావచ్చు. అయినా, ప్రవక్తల యొక్క భార్యలు అనేది పౌలు భావనయైయుంటే, దాన్ని తెలిపే సహజమైన విధానమేమంటే – "వారి" భార్యలు – ప్రవక్తల భార్యలు మౌనంగా ఉండాలని చెప్పబడేదే పౌలు ఆలాటి సర్వనామం దేనిని ఉపయోగించలేదు. అందువలన సాధారణంగా స్త్రీలు అనేగాని ప్రవక్తల భార్యలని కాదు. అంతేకాదు, అసలు గ్రీకులో స్త్రీలు అనే రెండవ రెఫరెన్సు ముందు ఆర్టికల్ ఏమీ

లేదు ("... సంఘములో స్త్రీ మాటలాడుట అవమానకరము"; 1 కొరింథీయులకు 14:35), సాధారణంగా స్త్రీలు చర్చ క్రింద ఉన్నారని అది సూచిస్తుంది. తప్పక, అతడు ఈ ఆజ్ఞను ప్రవక్తల భార్యలకు పరిమితి చేయలేదు. సంఘములో ప్రవక్తల భార్యలే మాట్లాడకూడదు, తక్కిన స్త్రీలు మాట్లాడవచ్చునని అతడు అనలేదు.

(3) భర్తలెవరు? *Aner* అనేదానికి బహువచనం *andras* అంటే "పురుషులు" కావచ్చు, "భర్తలు" కావచ్చు. *Idious* ("సొంత") అనే సర్వనామపు ప్రయోగం, స్త్రీలు తమ సొంత పురుషులను అడుగవలెనని సూచించబడింది, ఈ ప్రయోగం సాధారణంగా భర్తలను సూచిస్తుంది. కాని ఈ సెట్టింగ్‌లో భర్తలు లేక సాధారణంగా పురుషులు కావచ్చు. వివాహాలు చిన్న వయస్సులోనే సహజంగా జరిగాయనే వాస్తవం వివాహం కాని బాలికలు చిన్నవారైయుంటారని అర్థం. వివాహం కాని బాలికలు పౌలు యొక్క ఆలోచనలో లేకపోవచ్చు. ఎందుకంటే సహజంగానే పెద్దవారి చర్చలను వారు గౌరవిస్తారు, వారి చిన్న వయస్సునుబట్టి వారు నిశ్శబ్దంగా ఉంటారు. వారి విషయంలో గుప్తమయ్యిందేమంటే వారు ప్రశ్నలు అడుగదలచుకుంటే, వివాహితులైనవారికి వర్తించే సూత్రాన్నే వారు కూడా అనుసరించాలి. ఒంటరి సెట్టింగ్‌లో వారు పురుషులను అడుగవలసియుంది.

ఒక భర్త ప్రవక్తయై ఉండవచ్చు, లేక అతడు ఒక ప్రశ్నకు జవాబును ప్రవక్త దగ్గర అడిగి తెలిసికొని తరువాత గృహములో తన భార్యకు దానిని వివరించవచ్చు. దేవుని సంపూర్ణమైన జ్ఞానము బయలుపరచబడియుండి ఉండలేదు గనుక అనేక ప్రశ్నలను లేవనెత్తుటకు అవకాశాలుండేవి. ఇప్పుడు, క్రొత్త నిబంధన చదువుట ద్వారా స్త్రీ పురుషులిరువురు ఒకేలాగు ప్రవక్త యొద్దనుండి జవాబులను ప్రవక్తను నేరుగా ప్రశ్నల జవాబులను అడుగకయే కనుగొనవచ్చు.

భార్య క్రైస్తవురాలు భర్త క్రైస్తవుడు కాని పరిస్థితికి పౌలు ఉద్దేశించలేదు. ఒంటరి స్త్రీకి ఎలాగో తనకును అది వర్తిస్తుందని ఆమె తీర్మానించుకొనవచ్చు, జవాబులు ప్రవక్తలను ఒంటరిగానే అడుగవలసియుంటుంది, స్థానిక సంఘం యొక్క సమాజ కూడికలో కాదు.

(4) "ఇంట" లేక యింటి వద్ద అంటే అర్థమేమి? తాను ప్రశ్నలు అడుగవలసిన ఒకే స్థలం తన సొంత యింటియొక్క ఒంటరితనంలోనేనా? "ఎవడైనను ఆకలిగొనిన యెడల తన యింటనే భోజనము చేయవలెను" (1 కొరింథీయులకు 11:34) అనేది కేవలం "యింటికే" సందర్భం పరిమితి చేయదు – అంటే హోటల్లోగాని, పార్కులోగాని, యింటివద్ద తప్ప మరెక్కడైనా తినకూడదని అది ఉద్దేశింపలేదు. అందువలన, 1 కొరింథీయులకు 11:34 "ఇంట" అనే సందర్భం యింటికే పరిమితి చేయబడింది కాదు.

ఆరాధన సమయంలో ఒక పుస్తకాన్ని చదువకోరిన తన కుమారునితో తండ్రి, "కుమారుడా, ఆ పుస్తకాన్ని నీవు యింటివద్ద చదువుకోవచ్చు" అని అనవచ్చు. అంటే తన కుమారుడు ఆ పుస్తకాన్ని యింటి వెలుపట చదవకూడదని కాదు, సంఘ కూడికలో కంటే ఆ పుస్తకాన్ని అతడు యింకా ఎక్కడైనా తగినట్టు చదువుకోవచ్చు. అదే విధంగా, సంఘమంతయు కూడివచ్చిన స్థలంలో గాకుండ, "యింట" అంటే యింకా ఎక్కడైనా అని పౌలు భావించియుండవచ్చు. ఆలాగైనట్టయితే, "యింట" అనే సెట్టింగ్‌కు తరగతి గది యోగ్యత పొందవచ్చు.

సంఘమంతయు కూడిన స్థలంలో పురుషులు ప్రసంగించవచ్చు, ప్రశ్నలు అడుగవచ్చు; కాని ఆ హక్కు స్త్రీలకు లేదని మొదటి కొరింథీయులకు తేటగా ఉపదేశిస్తుంది. ఈ తీర్మానం ప్రవక్తల భార్యలకు వర్తించవచ్చు లేక సాధారణంగా స్త్రీలకు వర్తించవచ్చు ఎందుకంటే, "సంఘములో స్త్రీ మాట్లాడుట అవమానము" (14:35).

(5) "తగనిది" "improper" అంటే అర్థమేమి? అక్కడ పదం *aischron,* అంటే "అవమానము" (తెలుగులో "అవమానము" అనే ఉంది) (1 కొరింథీయులకు 14:35; 1 కొరింథీయులకు 11:6; ఎఫెసీయులకు 5:12లో కూడ చూడు). The Danker - Bauer *Greek English Lexicon*[3] దీన్ని "disgraceful" "అవమానకరము" అని నిర్వచించింది. సంఘ కూడికలో ఒక స్త్రీ మాట్లాడినట్టయితే, అనువుకాని చోట ఆమె మాట్లాడుతుంది. ఈ విధంగా తాను అవమానకరమైన కార్యంలో పని కలుగజేసికొనియుంది.

## ఉనికిలోని వరముల నేపథ్యము

1 కొరింథీయులకు 14 ముందు భాగంలో ఆత్మ సంబంధమైన వరములను పౌలు చర్చించినందున, ఆత్మ సంబంధమైన వరములు ఉపయోగింపబడుతున్న దినాల్లోనే ఈ ఆజ్ఞ వర్తిస్తుందని కొందరు తీర్మానించారు. F. W. Grosheide ఈ ఉద్దేశాన్ని గూర్చి మాట్లాడాడు:

> 14:34కు మరో ఆక్షేపణ ఏమంటే దాని సందర్భంనుండి దాన్ని విడదీయకూడదని ఈ సందర్భం భాషలు మాట్లాడడం, ప్రవచించడానికి సంబంధించిన ప్రత్యేకమైన శక్తులు చర్చించింది. ఈలాటి సేవల కాలంలో, స్త్రీలు చర్చలలో పాల్గొనకుండ ఆటంకపరచబడ్డారు అని మిషగా చెప్పబడింది. అయితే ఈ వ్యాఖ్యానం వాస్తవ దూరం. ఎందుకంటే పౌలు బహు సాధారణమైన భావంతో మాట్లాడాడు, కేవలం కొరింథీయుల పరిస్థితిని మాత్రమే ఆలోచించడంలేదు *(సంఘములన్నిటిలోను, ఎందుకంటే అది అవమానకరము, వగైరా.)*[4]

ఆలాటి నేపథ్యంలో స్త్రీలు ఎందుకు మౌనంగా ఉండాలి, వరములు అభ్యాసం చేయని కాలంలో మాటలాడడానికి వారు ఎందుకు అనుమతింపబడాలి? వరములు అభ్యాసం చేయబడే దినాల్లోనే వరములున్న స్త్రీలు వరాలను ఉపయోగించాలి గదా? పౌలు వెవ్వేరు గుంపులకు మాట్లాడుతున్నాడు: భాషలు మాట్లాడేవారు, ప్రవక్తలు, సమాజ కూడికలోని సాధారణమైన స్త్రీలు (1 కొరింథీయులకు 14:23–35).

## ముగింపు

సంఘమంతయు ఏకముగా కూడినప్పుడు స్త్రీలు మాట్లాడ అనుమతింపబడలేదు. ఆ నేపథ్యంలో వారు "మాటలాడుటకు సెలవు పొందలేదు." అంటే, ప్రసంగించడానికి గాని, ప్రశ్నలడగడానికి గాని సెలవు లేదు (1 కొరింథీయులకు 14:34). కేంద్ర రంగ ప్రవేశం చేయడమంటే లోబడక పోవడమైయుంటుంది. ఈ హేతువును బట్టి, సంఘంలో స్త్రీలు మాట్లాడడం అవమానకరం. సంఘ కూడికలో అధికార స్థానమున్నట్టి ఏలాటి

గుప్తమైనదానినైనను తొలిగించడానికిగాను, స్త్రీలు ఒంటరి నేపథ్యంలో ప్రశ్నలు అడుగవచ్చు.

దేవుని వాక్యాన్ని మాట్లాడడానికి క్రైస్తవ స్త్రీలకు వారానికి 168 గంటలు ఉంటాయి – కాని సంఘమంతా కూడియున్న ఆ రెండు మూడు గంటలసేపు మాత్రం కాదు. కొన్ని సందర్భాల్లోనైతే, పురుషులకంటే స్త్రీలకు ఎక్కువైన కాంటాక్ట్స్, ఎక్కువైన అవకాశాలు ఉండవచ్చు. ఆశ్చర్యకరమైన జీవ వాక్కులను వ్యాపింపజేయడానికి తాను మాట్లాడగల సందర్భాల్లో ఉపయోగించుటకు దేవుడు కనిపెట్టుతున్నాడు. ఈలాటి సందర్భాలు ఏర్పడినప్పుడు, మాట్లాడడంవలన ఆమె దేవుని మహిమపరచవచ్చు అనేకులు ప్రభువైన యేసును వెంబడించేలా శక్తిని ప్రయోగించవచ్చు.

సూచనలు

[1]F. W. Grosheide. *Commentary on the First Epistle to the Corinthians,* The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1953), 341. [2]Everett and Nancy Ferguson, "NT Teaching on the Role of Women in the Assembly," *Gospel Advocate* (October 1990): 29. [3]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 2d ed., rev. William F. Arndt, F. Wilbur Gingrich, and Frederick W. Danker (Chicago, Ill.: Univarsity of Chicago, 1979), 24. [4]Grosheide, 342.